RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 196 పేజీలు - 08 వెల - 02/- ఆదివారం 08 జూన్ 2025

# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్



- నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం
- ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు– దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు–, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు

మిగతావి 2లో

## బనకచర్లపై కేంద్రంఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
- సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:** బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ– వచ్చింది అని

మిగతావి 2లో

## నా మాటలకు కట్టుబడి ఉన్నా...

- ఇసికి మరోమారు రాహుల్ సమాధానం






## సోనియాకు అస్వస్థత

- సిమ్లా ఆస్పత్రిలో చేరిక

**అక్షర వేదం/సిమ్లా, జూన్ 07:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ

మిగతావి 2లో

## తెలంగాణ రైతాంగానికి కెసిఆర్ శ్రీరామరక్ష

- రైతు ప్రయోజనాలు కాపాడేది బిఆర్ఎస్మాత్రమే
- కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీలపై మాట్లాడరు
- కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్ధాల ప్రచారం
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:** గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో

మిగతావి 2లో

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

- నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి
- ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత



**అక్షర వేదం/అల్లూరు/భూపాలపల్లి,జూన్ 07:** తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యవకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమయంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగలిగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంతయ్యాడు. చింతూరు మండలంలోని మోతుగూడెం సమీపంలో ఈ విషాదం సంభవించింది. నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ

మిగతావి 2లో




## తెలంగాణ కేబినేట్‌లో విజయశాంతికి చోటు?

- హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం
- ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు








**అక్షర వేదం/హైదరాబాద్,జూన్7:** రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయంలో అప్పుడూ ఊహాగానాలు మొదల య్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిథ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినేట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో

మిగతావి 2లో

## నేటి నుంచి రెండ్రోజులు పాటు చేప ప్రసాదం పంపిణీ

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు



## వచ్చే ఐదురోజులు వానలే వానలు

- వాతావరణ శాఖ చల్లటి కబురు



## సోనియాకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియా చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## వచ్చే ఐదురోజులు వానలేవానలు

### - వాతావరణ శాఖ చల్లటి కబురు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:** రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ-రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు-సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల,భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## మాకూ కేబినేట్‌లో చోటివ్వండి

### - సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:** మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే దిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

## కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు-దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు- తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు- తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు- తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహూర్తాలు ఖరారు చేసినట్లు- సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు.ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## తెలంగాణ రైతాంగానికి కెసిఆర్ శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేదు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-టైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమిషన్ల కక్కుర్తితో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ- సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మ-కై-÷-క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్‌ఆర్‌ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటు-న్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు- చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్‌ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఒనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేటీఆర్ అన్నారు.


## తెలంగాణ కేబినేట్‌లో విజయశాంతికి చోటు?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమీ అడగలేదనీ, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనేది టాక్ ఉన్నది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించింది. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుకల్పించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినీరంగానికి చెందిన ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్టుగా ఉంటుందనేది రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది.

## నేటి నుంచి రెండ్రోజులు పాటు చేప ప్రసాదం పంపిణీ

### ● నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:** ఆస్తమా రోగులకు బత్తిన సోదరులు ప్రతీ ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో రేపటి నుండి అంటే ఆదివారం నుండి రెండు రోజుల పాటు జరిగే చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు.చేప ప్రసాదం నిర్వాహకుడు బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రోగులు, వారి సహాయకుల కోసం భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.మృగశిర కార్తె సందర్భంగా బత్తిన సోదరులు పంపిణీ చేసే చేప ప్రసాదం పంపిణికి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే చేప మందు పంపిణీ సోమవారం కూడా కొనసాగనుంది. దీనితో ఈ చేప ప్రసాదం పంపిణీకి కేవలం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్,మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిసా, చత్తీస్ ఘఢ్ తదితర రాష్ట్రాల నుంచి అస్తమా బాధితులు వస్తుంటారు. ఫిష్ మెడిసిన్ తీసుకునేందుకు గాను ఇప్పటికే ఎగ్జిబిషన్ మైదానానికి ఉబ్బస వ్యాధి గ్రస్తులు రావడం మొదలు కాగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.ఆర్ అండ్ బీ అధికారులు షెడ్లు, ఫ్లడ్ లైట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచారు. జీహెచ్‌ఎంసీ అధికారులు శానిటేషన్, జలమండలి మంచినీటి సరఫరా ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీని దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్ నాథ్ గౌడ్, సోదరుడు గౌరీశంకర్ లు పంపిణీ చేయనున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజి ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగలిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పత్తి మధుసూదన్, పత్తి శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పండు, రాహుల్ గోదావరిలో ఈరోజు సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహాదేవపుర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:** కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు.ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్ధాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు.కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ-.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ- అదని తుమ్మల క్లారిటీ- ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ- వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారికి " ఇల్లు ముగ్గు" కార్యక్రమం భూమి పూజ



**అక్షర వేదం/మహబూబాద్ జిల్లా:** దంతాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు కొంతమంది ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## జర్నలిస్టులందరికీ ఆహ్వానం

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 7:**శాంతి మరియు ఐక్యతను ప్రోత్సహించడంలో మీడియా పాత్రపై బ్రహ్మ కుమారిలు మీడియా సెమినార్ నిర్వహిస్తున్నారుతేదీ.. 8 జూన్ 2025 ఆదివారం సమయం....ఉదయం 10 గంటలకు వేదిక...బ్రహ్మ కుమారిస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్, బీబీ నగర్, భువనగిరి జిల్లా.. స్థానం జతచేయబడింది.ముఖ్య అతిథి.. శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి,ఛైర్మన్, మీడియా అకాడమీ. పాల్గొనేవారు... జర్నలిస్టులు అందరూ జూన్ 8వ తేదీ ఉదయం 8 గంటలకు AC బస్సు సౌకర్యం ఏర్పాటు చేయబడింది1. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ మరియు2. బుద్ధ భవన్..పాల్గొనే జర్నలిస్టులు దయచేసి ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. అల్పాహారం, భోజనం మరియు ఇతర రిఫ్రెష్‌మెంట్‌లు దయచేసి వేదిక వద్ద ఏర్పాటు చేయబడ్డాయి. మరిన్ని వివరాలకు సిస్టర్ కాంతిని 9010215102 ని సంప్రదించండిబికె సరళబ్రహ్మ కుమారీస్ వైస్ చైర్‌పర్సన్9010161616

## జూన్ 29న ఫెమి-9 బ్యూటి ఫ్యాషన్ మీట్

**- పోస్టర్ ఆవిష్కరించిన ఫెమి-9 ఉమెన్స్ క్లబ్ అధ్యక్షురాలు అనూష, ఆలె దేవి**



**హైదరాబాద్, జూన్ 07 (అక్షర వేదం) :** ఈనెల 29న బేగంపేట్ ఫ్యామిలీ వరల్డ్ లో ఫెమి-9 బ్యూటి ఫ్యాషన్ మీట్ కార్యక్రమాన్ని ఉ.9 నుంచి సా.5 వరకు నిర్వహిస్తున్నట్లు ఫెమి-9 ఉమెన్స్ క్లబ్ అధ్యక్షురాలు అనూష పేర్కొన్నారు. శనివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ లను ముఖ్య అతిథి ఆలె దేవితో కలసి ఆవిష్కరించి మాట్లాడారు. ఇది బ్యూటీ, ఫ్యాషన్ ఇండస్ట్రీ లను ఇష్టపడే వాళ్ళను ఒక్కచోట కలిపేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా రూపొందించిన కార్యక్రమం అన్నారు. అంటే ఇందులో భాగంగా సెల్ఫ్ మేకప్, నేయిల్ ఆర్ట్, పాలిష్, డాన్స్, ఫైర్ లెస్ కుకింగ్, హెయిర్ స్టైల్ కాంపిటేషన్స్, ప్లస్ సైజ్, మదర్, డాటర్, కపుల్, పెట్, కిడ్స్ ఫ్యాషన్ షో కార్యక్రమాలతో పాటు సెమినార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధులుగా సెల్ హెల్త్ అధినేత్రి సి.ప్రవీణ, బ్రిలియంట్ స్కూల్ అధినేత్రి రూపరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఫ్యాషన్ రంగానికి చెందిన వారే కాకుండా ప్రజలు కూడా హాజరు కావచ్చు అని చెప్పారు. సంస్థ కార్యదర్శి విజయ లక్ష్మి, ఉపాధ్యక్షురాలు హేమ వర్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాన్ని పరామర్శించిన గొంగళ్ళ రంజిత్,కుమార్

**అక్షర వేదం/కేటిదొడ్డి/గద్వాల:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల, పరిధిలోని నందిన్నె గ్రామానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకుడు రామాంజనేయులు, గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందగా ఆ నాడు, అందుబాటులో లేనందున నేడు నందిన్నె,గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు.అలాగే ప్రమాదానికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరఫున వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు,రంగస్వామి,వెంకట్రాములు ప్రేమ్ రాజ్,విజయ్,వీరేష్,భీమన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ బిజెపి (ఈజో) ప్రధాన కార్యదర్శిగా తుప్పత్ ఆనంద్

**● నాపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,ఏనుగు సుదర్శన్ రెడ్డి ధన్యవాదములు**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్,జూన్ 07:** మేడ్చల్ రూరల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ (ఈజో) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నాకిచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది,నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అన్ని విధాలుగా భారతీయ జనతా పార్టీకి విధేయుడుగా ఉంటానని ధన్యవాదాలు తెలిపారు.మేడ్చల్ రూరల్ జిల్లా ఎన్నికల అధికారి మురళీధర్ గౌడ్,విక్రమ్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, తిరుమల రెడ్డి, కూరపాటి విజయ్, గోనె శ్రీనివాస్,సామల పవన,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్, మరియు తలారి రవి, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి నాతోపాటు పనిచేస్తున్న కార్యకర్తలకు నాయకులకు నూతన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా టౌన్‌షిప్ ప్రాజెక్టును ప్రకటించిన జిస్క్వేర్ గ్రూప్




**హైదరాబాద్, జూన్ 07 (అక్షర వేదం) :** దక్షిణ భారత దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జి స్క్వేర్ గ్రూప్, ప్లాట్లు, మిశ్రమ వినియోగ అభివృద్ధిని కలిపే విశాలమైన టౌన్‌షిప్ ప్రాజెక్ట్ అయిన జి స్క్వేర్ సెవెన్ హిల్స్‌ను ప్రకటించింది. ఈ మేరకు శనివారం జి స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఎండీ బాల రామజేయం మాట్లాడుతూ రాకిండో నుండి 714 ఎకరాల ప్రాజెక్ట్‌ను సొంతం చేసుకోవడమనేది కోయంబత్తూరును ప్రధాన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మార్చే భారీ పెట్టుబడుల శ్రేణిలో తాజాదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇటీవలి పెట్టుబడులైన ఆస్ట్రియా రియల్ ఎస్టేట్ డెవలపర్స్(ఫీనిక్స్ మిల్స్ అనుబంధ సంస్థ) రిటైల్ అభివృద్ధి కోసం 9.03 ఎకరాల కొనుగోలు, ప్రపంచ స్థాయి ఐటీ పార్క్ కోసం ఎల్ అండ్ టి యొక్క నిబద్ధత మరియు ఎల్కాట్ సెజ్‌లో 1,500 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించడం కోసం క్యాప్జెమిని పెట్టుబడులు వంటి వాటి తరువాత ఇది జరిగిందన్నారు. కోవై హిల్స్ ప్రాజెక్ట్, ఇప్పుడు జి స్క్వేర్ సెవెన్ హిల్స్ గా పేరు మార్చబడిందని తెలిపారు. ఇది 714 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, దీని మొదటి దశలో 406 ఎకరాలు అభివృద్ధి చేస్తారని, దీనిలో 3,127 డిటిసిపి, రెరా ఆమోదించబడిన ప్రీమియం ప్లాట్లు ఉంటాయన్నారు. మిగిలిన 308 ఎకరాలు సిగ్నేచర్ విల్లా అండ్ అపార్ట్‌మెంట్ డెవలపర్‌లతో వుమ్మడి భాగస్వామ్య ప్రాజెక్టులు, వాణిజ్య లీజింగ్, వ్యాపార పార్కులు, పాఠశాలలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, ఆర్థిక సంస్థలు, స్పోర్ట్స్ అకాడమీ, మాల్స్, మల్టీప్లెక్స్‌లతో సహా అంతర్నిర్మిత ఐటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం కేటాయించబడ్డాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లో ముందుగా పెట్టుబడి పెట్టె పెట్టుబడిదారులకు బలమైన వృద్ధి సామర్థ్యం తో పాటుగా పచ్చదనంతో సహజంగా చల్లటి మైక్రోక్లైమేట్‌ను సృష్టిస్తుందన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ గుర్తించి చికిత్స చేస్తే ప్రాణాలు కాపాడవచ్చు

**● కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ బ్రాంచ్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అరుణ్ రెడ్డి**




**హైదరాబాద్, జూన్ 07 (అక్షర వేదం) :** బ్రెయిన్ ట్యూమర్ ను త్వరితగతిన గుర్తించి సరైన సమయంలో తగిన చికిత్స పొందితే ప్రాణాలను రక్షించవచ్చని కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ బ్రాంచ్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అరుణ్ రెడ్డి పేర్కొన్నారు. బ్రెయిన్ ట్యూమర్‌లపై అవగాహన పెంచడం, తొందరగా గుర్తించడం, సమయానికి వైద్యం అందించడం కీలకమని అన్నారు. జూన్ 8న ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించేందుకు శనివారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన వైద్య చికిత్సలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కేర్ హాస్పిటల్స్ 'పవర్ ఆఫ్-3' పేరుతో ప్రచారం ప్రారంభించిందని తెలిపారు. అత్యవసర చికిత్సను బలోపేతం చేయడానికి, కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్ లోని అన్ని ఆసుపత్రులలో 30 నిముషాల్లో చేరుకునే 5జి టెక్నాలజీతో కూడిన అంబులెన్సులు అందుబాటులోకి తెచ్చిందన్నారు. చికిత్సకు లొంగని తలనొప్పి, కాళ్లు, చేతుల్లో తిమ్మిరి, జలదరించినట్లు అవుతుండటం, ఏకాగ్రత కుదరక పోవటం, జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్యలు, మానోభావాలు, వ్యక్తిత్వంలో మార్పులు, బాలెన్స్ కోల్పోయి తూలటం, పొట్టలో వికారం, వాంతులు, వినికిడి, దృష్టిలో ఇబ్బందులు ఉంటే ఇవి బ్రెయిన్ ట్యూమర్ అనే తీవ్రమైన నరవ్యవస్థ సంబంధిత వ్యాధికి ప్రారంభ లక్షణాలు కావచ్చని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం సంస్థ ప్రకారం, ప్రతి యేటా ప్రపంచ వ్యాప్తంగా 3 లక్షల మందికి పైగా బ్రెయిన్, నర్వస్ సిస్టమ్ ట్యూమర్లు బాధ పెడుతున్నాయన్నారు. మన దేశంలో ఏటా సుమారు 40 వేల కొత్త కేసులు, చాలా వరకు ఈ ట్యూమర్లు తీవ్రమైన స్థాయికి చేరిన తర్వాతే గుర్తించ బడుతున్నాయని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, ఉప్పల్, చిలకనగర్,జూన్ 07:** చిల్కానగర్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీ నివాసి కొల్లూరి సమ్మమ్మ కు వారి నివాసానికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ సమ్మమ్మ మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్నా తనను సంప్రదించమని వారికి ధైర్యాన్ని చెప్పారు, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఏదో ఒక రకంగా సహాయపడుతున్నారని అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధిత కుటుంబాలకి ఎక్కువ డబ్బులు అందేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణ గౌడ్,శ్యామ్,బంటి గౌడ్ పాల్గొన్నారు.

## క్వాలిటీ సర్టిఫికెట్ ప్రారంభించిన ఆశీర్వాద్ ఆటా : బ్రాండ్ అంబాసిడర్ గా స్నేహ




**వరంగల్, జూన్ 07 (అక్షర వేదం) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో నాణ్యత హామీని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ? పేరుతో నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామని అన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ జేస్తుందన్నారు. గోధుమ పిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్, ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించ బడుతుందని చెప్పారు.

## బోడుప్పల్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్,జూన్ 07:** త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈద్ అల్ అధా " ప్రార్థనలు నిర్వహించారు.ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, ఖాదర్,హమీద్,పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర,సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు

**● తెలియజేసిన మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబి మహేష్ నాయుడు**



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం,త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ అల్లా,దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈద్- అల్-అదా(బక్రీద్) పండుగ సందర్భంగా అయిజ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.మహేష్ నాయుడు ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు,తెలిపారు.త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు.దాన ధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. త్యాగం,సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుంది.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు.భక్తి భావం, విశ్వాసం,కరుణ,ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు.ఈ పండుగ సోదర భావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది.అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు.అల్లా దయతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని,ప్రార్థిస్తున్నాం అన్నారు.

# ప్రాగటూరు కోటను పర్యాటక కేంద్రం చేయండి

**● బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం, ప్రాగటూరు గ్రామం కృష్ణనది,సమీపంలో ఉన్న చారిత్రాత్మక కోటను సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ పర్యాటక కేద్రంగా చేయాలని,200 ఎకరాల విస్తీర్ణం,అదే విదంగా 2000,సంవత్సరాల చరిత్రగల ఈ ప్రాగటూరు రాజ్యము,గురించి ప్రజలకు తెలియాలని,తెలంగాణ రాష్ట్రంలో ఇంత చరిత్ర గల కోట లేదని,కృష్ణ నది అనుకుని ఉన్న, ఎన్.హెచ్.44 జాతీయ రహదారి సమీపంలో ఉన్న,జోగులాంబ అమ్మవారు 5,వ శక్తిపీఠం సమీపంలో ఉన్న,కొండారెడ్డి బురుజుకు నేల,వయ్యారం,టన్నల్ ఉండేది అని ఇక్కడి ప్రజలు చెబుతున్నారు.కావున ఇలాంటి ప్రాముఖ్యతగల కట్టడాలను ప్రజలు చూడాలని,రాబోయే తరాలకు మన చరిత్రలు తెలుపడానికి కొన్ని సజీవంగా ఉంచాలని దీనికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.కావున రోడ్డు,బోటు, కట్టడాలు పునరుద్దరణ చేసి, మౌలిక సదుపాయాలు కలిపించి చారిత్రాత్మక కట్టడాలను కాపాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడుగు వెంకటేష్,నాయకులు నాగేశ్వర్ రెడ్డి,రాజశేఖర్ శర్మ,ఉపేందర్,గోపి, సుంకన్న,రాజేశ్వర్ రెడ్డి,చందు, రాఘవేంద్ర,సూరి,రంగస్వామి తదితరులు పాలుగోన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఈద్గా దగ్గర ప్రత్యేక ప్రార్థనలు

**● పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**





**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి:** నేడు బక్రీద్ పండుగ సందర్భంగా గద్వాల పట్టణంలోని ఈద్గా,దగ్గర ముస్లింలు,ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,పాల్గొని ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముస్లిం సోదర, సోదరీమణులకు,బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగనికి,ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్,అని ఆయన అన్నారు.దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరే ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలు,రైతులకు,సకాలంలో వర్షాలు కురిసి,సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,డి.శేఖర్ నాయుడు ఆతుకూరి రెహమాన్,గంజిపేట రాజు,శ్రీరాములు, ఎండి.మాజ్,ముని,చాకలి శ్రీనివాసులు,రవి,దౌలత్ చిన్న,గోవర్ధన్,పాషా,రైమత్ భాష,ఎండి.పసి,ఎండి.సయ్యద్,పరశురాముడు,కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన వారిని పూల మాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే





**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 07:** కుర్వ హనుమంతు పార్థివ దేహానికి పూల,మాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే.గద్వాల నియోజకవర్గం గద్వాల మండల పరిధిలోని తెలుగోనిపల్లి, గ్రామానికి చెందిన కురువ హనుమంతు గుండె పోటుతో మృతి చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. అదే విధంగా గద్వాల మండలం పరిధిలోని తెలుగోనిపల్లి,గ్రామానికి చెందిన గుడికాడి రామకృష్ణ,గుండె పోటుతో మృతి చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది.ఎమ్మెల్యే,తో పాటు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు,జిల్లా సీనియర్ నేత రమేష్ నాయుడు,మాజీ ఎంపీపీ విజయ్,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,నాయకులు కురుమన్న, మోహన్ యాదవ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్.ఓ.సి. అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం,లోని అయిజ మండలం పరిధి,లోని తూంకుంట,గ్రామానికి చెందిన రవి ఆపరేషన్ కొరకు,5,00,000/ రూపాయలు ఎల్ఓసి కాఫీ అందజేశారు.అలంపూర్ నియోజవర్గంలోని పలు కార్యక్రమాలకు హాజరై వెళ్తుండగా మార్గ మధ్యలోనే,కార్ నిలిపి రవి కు ఆపరేషన్ కొరకు,ఎల్ఓసి ఫైల్ పై సంతకం పెట్టి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు,ఉన్నారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్‌లో చేరికలు..!

**● బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణానికి పనిచేయాలని రాష్ట్ర నాయకులు నంది రామయ్య పిలుపు**




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 07:** గోదావరిఖనిలో శనివారం టియుసిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి రాజేందర్, పుల్లూరి నాగభూషణం, బుషిపాక దేవయ్య, డివిజన్ కమిటీ సభ్యులు చిలక రాజు లు మాస్ లైన్ ప్రజాప్రంథా లో చేరారు. ఈ సందర్భంగా మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నంది రామయ్య మాట్లాడుతూ.. ఈ దేశంలో ప్రజాపోరాటాలు మరింత బలంగా నిర్మించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక రంగాన్ని ఐక్యం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, మార్త రాములు, తూళ్ల శంకర్, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, పెండ్యాల ఓదెలు, కల్వల రాయమల్లు తదితరులు పాల్గోన్నారు.

# బక్రీద్ పండుగ భక్తి,త్యాగం కరుణ,విశ్వాసం,అనే గొప్ప గుణాలను,ప్రజల్లో పెంపొందిస్తుంది

**● ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్,మెట్టు దగ్గర గల ఈద్గాలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలో,జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,మున్సిపల్ మాజీ చైర్మన్



బి.ఎస్.కేశవ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సరితమ్మ,మాట్లాడుతూ దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని పేర్కొన్నారు. త్యాగానికి,సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,పట్టణ,ఆయా మండల మాజీ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దళితుల పొలాలకు వెళ్ళే,నక్ష బాటను కబ్జా చేసుకొని, పొలాలకు వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నా, వారిపై చర్యలు తీసుకోవాలి



**అక్షర వేదం/మల్దకల్/గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సి,ఎస్టీ,విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యులు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం కుర్తిరావుల చెరువు గ్రామంలో 10,మంది దళితుల భూములకు వెళ్లే నక్ష బండ్ల బాటను,అదే గ్రామానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన భూ స్వామి ఆక్రమించుకొని ఉద్దేశపూర్వకంగానే దళితులను ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నా వ్యక్తిపై చర్యలు,తీసుకోవాలని జిల్లా ఎస్సి,ఎస్టీ,విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యులు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ కోరారు.మల్దకల్ తహసీల్దార్ కార్యాలయం,నుండి నక్ష బండ్ల బాట,కుర్తి రావుల చెరువు నుండి గార్లపాడు,మల్దకల్ వరకు ధ్రువీకరణ పత్రం ఉన్న కూడా బాట వదలకుండా కబ్జా చేసారని బాధితులతో పాటు అక్కడ ఎస్సి, ఎస్టీ,విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ నుండి పర్యవేక్షించారు.మల్దకల్ తహసిల్దార్,తో చరవాణి ద్వారా సమస్యను తెలియపరచి పరిష్కరించాలని తెలిపారు. దళితులను అనేక రకాలుగా వివక్ష చూపించి పొలానికి బాట కబ్జా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నా,వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చొరవ చూపి చర్యలు తీసుకోవాలని అన్నారు.దళితులను గద్వాల ప్రాంతంలో అనేక రకాలుగా వివక్ష చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా యంత్రాంగం అందరు దళితుల అభ్యునతి కోసం కృషి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ అమృత రాజ్,కుర్తి రావుల చెరువు,దళిత సామజిక వర్గానికి చెందిన బాధితులు దావీదు,సామేలు సుధాకర్,రైతులు,తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా బక్రీద్ వేడుకలు

**అక్షర వేదం/రాయికల్ జూన్ 07:** రాయికల్ మండల్ లో ఇటిక్యాలలో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పండుగ ను జరుపుకున్నారు ఈద్గ దగ్గర కి వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి విశ్వాసానికి మానవత విలువలకు మత సామాజిక ఐక్యతను పెంపొందించేది బక్రీద్ పండగ అని అన్నారుఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు.

# బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన రామిల్ల కిరణ్



**అక్షర వేదం/కాటారం, మే 7:** మండలంలో జరిగిన బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులకు గుర్తు చేస్తూ త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీకగా ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా, ప్రతి ఒక్కరిలో సోదర భావం, ఐక్యత పెరగాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ కాటారం మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రామిల్ల కిరణ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దళితులకి ఉనికి లేకుండా రాజకీయ కుట్రలు



**అక్షర వేదం/మల్హర్ రావు, మే 7:** మండలం లోని రాజకీయా పార్టీల పంజారంలో ఇరికిన మాదిరి కాకుండ ప్రజాస్వామ్య వాధిగా అణగారిన వర్గలా పెద్దన్నగా ఆలోచించగలరు అన్నారు. ఉపాముఖ్యమంత్రి భట్టి విక్రమర్క ఒక వేడుకలో అందరికి సమానమైన పేద్దపీటలు వేశారు. ఆయనకు క్రింద ఉన్న పీఠ వేశారు.ఒక జడ్పిచైర్మన్ నాలుగు మండలాలకే పరిమితం చేశారు.అవతల రేడ్డి ఏమ్మేల్యే ఉన్నారు. గనుక ఇప్పుడు ఇద్దరు మాజీలే మ్నెన్నటికి మ్నెన్న ఒక యంపి దళితుడైనా కారణంగా ఏవిదంగా అవమనపరిచినారోమికు తేలుసు అన్నారు. ధళితయువకుడు సోషల్ మిడియాలో పోస్ట్ చేస్తే ఏవిదంగా ఇబ్బంది పేట్టినారో తెలుసు మికు అన్నారు.ప్రభుత్వ విధులకు హజరై పనిలో బాగంగా మరిణిస్తే ధళితుడైనాఒకే ఓక్క కారణం చేతకనీసం ప్రభుత్వం నుండి ఏక్స్ గ్రేషియా ప్రకటించలేదుభరోసైనా ఇవ్వలేదుఇది ధళితుల పరిస్థితిఏ స్థాయిలో ఉన్న అదే స్థాయిలో అణచివేతకు గురిఅవుతున్న వైనంఅన్నారు.అక్షరం అర్థికం అధికారం ఆత్మగౌరవం అందకుండ అగ్రవర్ణలు కుట్రలు చేస్తున్నారుచదువుకున్న గాని దళితులల్లో ఐక్యత లేకుంటే అంత శూన్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా దళిత బందు సాధన సమితి అధ్యక్షులు నౌడ్ల సంపత్ ఇతర తదితరులు ఉన్నారు

# అంబటిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం

**- మేడిగడ్డ బ్యారేజీ గోదావరిలో ఆరుగురు గల్లంతు**

**అక్షర వేదం/మహాదేవపూర్, జూన్ 7:** మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన యువకులు నలుగురు కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గోదావరిలో ఈరోజు సాయంత్రం స్థానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతు కావడం జరిగింది వారి యొక్క వివరాలు పట్టి వెంకటస్వామి యొక్క ఇద్దరు కుమారులు పట్టి మధుసూదన్ 18 పట్టి శివ మనోజ్ 15 తోకరి రాజు కుమారుడు తొగరి రక్షిత్13 కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్ 16 కొర్లకుంట గ్రామానికి చెందిన పండు 18 రాహుల్ 19 సంవత్సరాలు గల యువకులు గోదావరి స్నానానికి వచ్చి గల్లంతు కావడం జరిగింది. సంఘటన స్థలాన్ని మహాదేవపుర్ ఎస్ఐ పవన్ కుమార్ పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది.



# గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇవి బందు

### - ఉల్లంఘిస్తే కటిన చర్యలే

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 7:** భూపాలపల్లి జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈత కొట్టడం, ఫోటోలు, వీడియోలు తీయడంపై నిషేధం విధించినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర తెలిపారు.శనివారం గోదావరి నదిలో ఈత కొట్టడానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు గల్లంతైన సంఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. గోదావరి నదిలో ఈత కొట్టడం, ఫోటోలు దిగడం, సోషల్ మీడియా కోసం వీడియోలు తీయడం, రీల్స్ రూపొందించడం వంటివి ప్రమాదకరమైన చర్యలుగా మారుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలను రక్షించే ఉద్దేశంతో ఈ కార్యకలాపాలపై నిషేధం విధించబడినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత రీల్స్ కోసం తీయు వీడియోలు ప్రమాదకరంగా మారుతున్నాయని, అవి ప్రమాదాలకు దారి తీసి ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. నిషేధ సమాచారం ప్రజలకు తెలిసేలా విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని, పటిష్ట గస్తీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈత కొట్టడం, వీడియోలు తీయడం పూర్తిగా నిషేధించబడినదని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి గోదావరి, చెరువులు, కాలువలు వంటి వాటిలో ఈతకు వెళ్లడం, ఫోటోలు దిగడం, వీడియోలు తీయడం వంటివి నిషేదమని ప్రజలు గమనించాలని ఆయన స్పష్టంచేశారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు ప్రాణాలు కాపాడుటలో యంత్రాంగం జాగ్రత్తగా ఉండాలని, భద్రతా నిబంధనలను పాటించాలని సూచించారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి జూన్ 7:** గద్వాల జిల్లా కేంద్రంలో ఈరోజు బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అశేష భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గోనుపాడు గ్రామం మరియు గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రార్థనల కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో "అలై బలై" ఆలింగనాలు చేసుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... "త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ మానవీయత, సేవా భావనను నూరిపోసే పవిత్రదినం. దైవ ఆజ్ఞను అనుసరించి సమాజ హితాన్ని కోరుతూ జీవించాలన్న సందేశాన్ని అందించేదిగా ఈ పండుగ నిలుస్తుంది. తమకు కలిగిన దాంట్లో కొంతను ఇతరులతో పంచుకోవడం అనే దాతృత్వాన్ని బక్రీద్ ద్వారా నేర్చుకోవాలి" అని చెప్పారు.అలాగే, "గద్వాల నియోజకవర్గంలోని ప్రజలకు, రైతులకు అల్లా ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురవాలి. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంతో, అష్టైశ్వర్యాలతో నిండిన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

### • ఆర్జీ వన్‌లో పర్యటించిన షెడ్యూల్ క్యాస్ట్ సింగరేణి లైసన్ ఆఫీసర్



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 07:** ఆర్.జి-1 జిఎం కార్యాలయంలో శనివారం ఎస్.సి. (షెడ్యూల్ క్యాస్ట్) రోస్టర్ పరిశీలన కమిటీ సమీక్ష నిర్వహించారు. ఎస్.సి ల పదోన్నతుల గురించి రోస్టర్ రికార్డ్ ల రిజర్వేషన్లు పాటిస్తున్నరా అని జిఎం డి.లలిత్ కుమార్, ఎస్.సి. చీఫ్ లైజన్ అధికారి దుర్గం రాంచందర్ అధ్యక్షతన, సింగరేణి కార్పొరేట్ యస్.సి. సంఘం అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్.సి. సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర్ ల సమక్షంలో పరిశీలించారు. ఆర్.జి -1 ఏరియాలో ఎస్.సి ఉద్యోగస్తులకు కేటాయించిన రిజర్వేషన్ విధానంలో ప్రమోషన్ల అమలుకు సంబందించి తగు సూచనలు సలహాలు చేశారు. ఏరియా పరిధిలో మిగిలి ఉన్న పోస్టులకు పరిక్షలు నిర్వహించి భర్తీ చేయాలి, ఒకవేళ కోటా ప్రకారం ఉన్న గనిలో లేనిచో మిగతా మైన్స్ నుండి తీసుకొని ఆ పోస్ట్ లను ఫుల్ ఫీల్ చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి ఉపాధ్యక్షులు యం.వి రావు, ఆర్జీ.1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హన్మంత రావు, ఎస్.సి డిప్యూటి జనరల్ సెక్రటరి కనుకుంట్ల తిరుపతి, ఆర్జీ. 1 ఎస్.సి లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, ఎస్.సి ఎస్.టి కన్వినర్ ఆరేపల్లి హరీష్, ఈర్ల రాజేష్, చొప్పదండి ప్రభాకర్, మేదరి కుమార్, మహంకాళి తిరుపతి, రామగిరి వెంకట స్వామి, శివసాయి, తిరుపతి, గడ్డం శంకర్, పెగడపల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# చతిస్గడ్ మారణకాండలను ఖండించండి: జేవి చలపతిరావు

### • అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచకుండా చేస్తున్న ఎన్ కౌంటర్లను తీవ్రంగా ఖండిస్తున్నాం: జేవి చలపతిరావు సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు.




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 07:** గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సెక్రెటరీ సభ్యులు జేవి చలపతిరావు పాల్గోని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను, వారికి నాయకత్వం వహిస్తున్న మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్లు చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. మూడు రోజుల క్రితం చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ నేషనల్ పార్క్ వద్ద అరెస్టు చేసిన కేంద్ర కమిటీ సభ్యులు (చలం) సుధాకర్ ని చిత్రహింసలు పెట్టి దారుణంగా ఎన్ కౌంటర్ చేశారని తన సహచరుడు భాస్కర్ కూడా చనిపోయాడని ఇంకా తమ ఆధీనంలో ఉన్న నాయకులను కూడా ఎన్ కౌంటర్లు చేసి చంపే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేస్తారు. పార్టీ శాంతి చర్చలకు ముందుకు వచ్చి కాల్పుల విరమణ పాటిస్తున్న తరుణంలో ఏకపక్షంగా నిరాయుదులుగా ఉన్న వారిపై ఇంత తీవ్రస్థాయిలో హత్యాకాండ కొనసాగించడాన్ని ప్రజలంతా ఖండించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ ఆధీనంలో ఉన్న వారిని కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేసారు. ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మధ్య భారతంలో ఆదివాసీలను ఏజెన్సీ ప్రాంతాల నుండి వెళ్లగొట్టడానికి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల్ని కాపాడ్డానికి అక్కడి ఖనిజ సంపదను తరలించడానికి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి హత్యాకాండ కు పాల్పడుతుందని అన్నారు. అరెస్టు చేసిన వారిని చట్టపరంగా కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఈ నరేష్, ఏ వెంకన్న సిహెచ్ శంకర్ బి అశోక్ బుచ్చక్క తదితరులు పాల్గోన్నారు

# బహుజన యువకుడి కలల్ని కాల్చేసిన షార్ట్ సర్క్యూట్

### • ప్రభుత్వమే ఆదుకోవాలి డిమాండ్ చేసిన బొడ్డుపల్లి చంద్రశేఖర్ • బిసి యువత కలలు కాలిపోతే చలించాల్సింది ప్రభుత్వమే: ఎమ్మార్వోకీ బొడ్డుపల్లి చంద్రశేఖర్ వినతి

**అక్షర వేదం/నల్గొండ నాగార్జునసాగర్,పెద్దవూర, జూన్ 07:** చిట్టిమల్ల సర్వేష్ అనే పట్టుదల గల బీసీ యువకుడు, గ్రామీణ ప్రజలకు సేవలందించాలనే ధ్యేయంతో స్థాపించిన మినీ బ్యాంక్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ?3 లక్షల విలువైన పరికరాలు కాలిపోయాయి. ఇది ఒక సామాన్య సంఘటన కాదు జీవితాన్ని అర్ధాంతరంగా నిలిపేసిన మానవీయ విపత్తు.ఇది ఆర్థిక నష్టం కాదు ఇది ఒక బీసీ యువకుడి ఆశల దగ్ధంవారి శ్రమ, వారి కష్టసాధ్యమైన లక్ష్యాలు, బహుజనుల కోసం చేసిన ప్రయత్నాలు ఇది ఓ కుటుంబానికి కాదు, ఓ వర్గానికి, ఓ ఆశయానికి ఎదురు దెబ్బ.ప్రభుత్వం స్పందించాలి ఇది సామాజిక న్యాయం కోసం పరీక్షపెద్దవూర ఎమ్మార్వో కి బహిరంగంగా వినతి చేయడం జరిగింది. బాధితుడికి న్యాయం జరగాలన్న బీసీ సమాజ్ డిమాండ్.బీసీ సమాజ్ రాష్ట్ర నాయకుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ సంఘటనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఆయనతోపాటు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బాలగోని యల్లయ్య గౌడ్, బుడిగపాక సత్యనారాయణ, వడ్లపల్లి లాలయ్య తదితరులు సంఘీభావం తెలుపుతూ ఆయనతో పాటు ఉన్నారు.



# రైతులకు అండగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం

### • అన్ని ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించిన కేంద్రం ప్రభుత్వం • కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ,లు బోగస్ గ్యారెంటీలు: బిజెపి,జిల్లా అధ్యక్షుడు, రామాంజనేయులు



**అక్షర వేదం/మల్దకల్/గద్వాల/జూన్ 07:** జోగుళాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా, జి.వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర,ప్రకటించిన సందర్భంగా,గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం,లో గాంది చౌక్,లో నరేంద్ర మోడీ,కి పాలాభిషేకం చెయ్యడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు రామంజనేయులు మాట్లాడుతూ రైతుల,పక్షపాతి, ఆపద్బాంధవుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఎం.ఎస్.పి రెట్లను పెంచి ప్రతి సంవత్సరం క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపి రైతులకు మేలు చేస్తున్నరూ అని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 500 రూపాయల,బోనస్ ఇస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం,అని అన్ని పంటలకు 500,రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.కిసాన్ సమాన్ నిధి ద్వారా రైతుల,ను నరేంద్ర మోడీ ఆదుకుంటున్నాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి,ఎగ్బోటి.మండల అధ్యక్షులు బి తిరుపతి రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎ.వి.రెడ్డప్ప,మాజీ సర్పంచ్ దామ నాగరాజు,దామ వెంకటేష్,మద్దెల బండ బంగ్లా వీరన్న గౌడ్,బిజెవైఎం అధ్యక్షుడు శివప్రసాద్,చిన్నోనిపల్లి నర్శింహులు గౌడ్,గార్లపాడు విజయ్ బాస్కర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మండలం భారతీయ జనతా పార్టీ నూతన కమిటీ ఎంపిక





**అక్షర వేదం/జైపూర్ జూన్ 07:** జైపూర్ మండల కేంద్రంలో సాగర్ రావు కాంప్లెక్స్ లో శనివారం నాడు మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి. వెంకటేశ్వర్ గౌడ్ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ జైపూర్ మండల నూతన కమిటీ వేయడం జరిగిందని జైపూర్ మండల పార్టీ అధ్యక్షుడు దూట. రాజ్ కుమార్. తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం. అశోక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నూతన కమిటీని అందరి సమక్షంలో వేయడం జరిగిందని ఈ కమిటీలో ఎన్నికైన సభ్యులందరూ మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి విశేషమైన కృషి చేయాలని కోరారు.ఈ నూతన కమిటీలో నియమించబడిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన కమిటీలోమండలం ఉపాధ్యక్షులుగా వేముల రమేష్ గౌడ్, గణేష్ జైపూర్ మండల ప్రధాన కార్యదర్శులుగా వేముల తిరుపతి గౌడ్, చేగొండ శ్రీనివాస్, రామగిరి రామ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కుమారస్వామి, లవ కుమార్ లను కార్యదర్శులుగా చంద్రమౌళి, మునిధర్ రెడ్డి, రజిత, రమాదేవిలను మండల కోశాధికారులుగా శ్రీకాంతులను ఎంపిక చేసినట్టు తెలియజేశారు, కమిటీ సభ్యులందరూ క్రమశిక్షణతో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామస్థాయిలో ఇంటింటికి తీసుకువెళ్లి మండలంలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ జెండా ఊరు ఊరునా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బూత్ కమిటీ సభ్యులు మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### • కొనసాగుతున్న అటవీశాఖ దాడులు • పట్టించుకోని ఎంఎల్ఏ వినోద్ • బిజెపి రాష్ట్ర నేత కొయ్యల మాజి ఫైర్



**అక్షర వేదం/నెన్నెల జూన్ 07:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతులపై అటవీశాఖ దాడులు పెరిగాయని, వారి భూములను ప్రభుత్వం లాక్కుంటున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాయవాది కొయ్యల ఏమాజి విమర్శించారు. ఈ రోజు నెన్నెల మండలంలోని ఖర్జీ, జంగాలపేట, దమ్మిరెడ్డిపేట, కొత్తగూడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏమాజి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతుల భూములను లక్ష్యంగా చేసుకొని ఆక్రమించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదాని అన్నారు. ప్రజల ఓట్లతో ఎంఎల్ఏ అయిన గడ్డం వినోద్ రైతుల గోడు పట్టించుకోవడం లేదన్నారు. ఆయన హైదరాబాద్ లో ఏసి లకే పరిమితం అయ్యాడని విమర్శించారు. రైతులు అరవై ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను అటవీశాఖ అధికారులు దాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట మంత్రి సీతక్క ఇటీవల నిర్వహించిన సమావేశంలో అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించినా వారి బుద్ధి మారడం లేదన్నారు. రైతులు పాల్గొన్నారు.



# సహాయ పరికరాల దరఖాస్తు గడువు జూన్ 30 వరకు పొడగించాలి

**● వికలాంగుల చైర్మన్‌కి ప్రభుత్వ కార్యదర్శికి డైరెక్టర్‌కి విజ్ఞప్తి ● నోటిఫికేషన్ సవరించకుంటే ఆందోళన చేస్తాం ఎన్. పి.ఆర్.డి తెలంగాణ రాష్ట్ర కమిటీ**



**అక్షర వేదం/హైదరాబాద్ జూన్ 07:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సహాయ పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయించడం పట్ల ఎన్. పి.ఆర్.డి తెలంగాణ రాష్ట్ర కమిటీ హర్షం ప్రకటిస్తుంది.కానీ టీవీసీసీ /సి1/119/2024 నోటిఫికేషన్ తేదీ 06.06.2025 నాడు విడుదల చేసినారు. ఇందులో 07.06.2025 నుండి 18.06.2025 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసిన వారికి మాత్రమే పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయం చేయడం సరైంది కాదు. కేవలం 11 రోజుల వ్యవదిలో దరఖాస్తుకు అవసరం అయిన సర్టిఫికెట్స్ తీసుకోవడం సాధ్యం కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలి. 35 కోట్ల రూపాయలతో పరికరాలు ఇవ్వాలని నిర్ణయం చేసిన అధికారులు దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 30 రోజుల సమయం అయిన ఇవ్వాలి. 11 రోజుల కాలపరిమితి పెట్టడం అంటే లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది.ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలనే నిబంధన వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది.దరఖాస్తులు ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా స్వీకరించేందుకు చర్యలు తీసుకోవాలి. పరికరాల కోసం అనేక నెలల నుండి ఎదురుచూస్తున్న వికలాంగులకు అధికారుల నిర్ణయం వలన నష్టం జరిగే అవకాశం ఉంది.తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ను సవరించాలని, దరఖాస్తు గడువు కనీసం జూన్ 30 వరకు పొడగించాలని, అఫ్ లైన్ లో కూడా దరఖాస్థులు స్వీకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎన్. పి.ఆర్.డి తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతుంది. అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాము. టి వి సి సి చైర్మన్ ముత్తినేని వీరయ్య తక్షణమే జోక్యం చేసుకోవాలని, నోటిఫికేషన్ సవరించే విదంగా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతున్నాము.సహాయ పరికరాల దరఖాస్తు కోసం అవసరం అయిన సమయాన్ని లబ్ధిదారులకు కేటాయించాలని లేకుంటే లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తామని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు కే వెంకట్, కార్యదర్శి ఎం అడివయ్య హెచ్చరించారు.

# భీమారం మండల కార్యవర్గ సమావేశం

**అక్షర వేదం/భీమారం జూన్ 07:** ఈరోజు భీమారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ గారి అధ్యక్షతన భీమారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మండల ప్రభారీ కాశెట్టి నాగేశ్వర్ రావ్ చెన్నూర్ కంటిస్టెడ్ MLA అభ్యర్థి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ గారు పాల్గొని రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశం మేరకు, కాసెట్టి నాగేశ్వర్ రావ్ గారు ఈరోజు భీమారం మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది భీమారం మండల నూతన ఉపాధ్యక్షులుగా కొమ్ము దుషాంత్ యాదవ్, సెగ్గం మల్లేష్ దుర్గం కత్తెరసాల, ఆకుదారి శెంకర్, ప్రధానకార్యదర్శులుగా మాడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్ యాదవ్, కార్యదర్శులు గా తాటి సమ్మగౌడ్,సుధాకర్ రెడ్డి, శ్యామల, మధునక్క , కోషాది కారిగా కొమురయ్య లను ప్రకటించడం జరిగింది, కాగ అనంతరం మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ గారు మాట్లాడుతూ. మండలం లోని ప్రజల ప్రధాన సమస్యలపై భారతీయ జనతా పార్టీ తరుపున పోరాటం చేయడానికి తీర్మానించడమైనది, అదేవిధంగా గత పదకొండు సంవత్సరాలుగా , 2014, 2019, 2024 , పార్లమెంట్ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు అఖండ విజయాలను నమోదు చేసిన భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీ గారు, మూడో సారి ప్రధానమంత్రిగా పదవిని స్వీకరించి, 11ఏళ్లు పూర్తి చేసుకుంది, 2014 నుంచి ఇప్పటి వరకు ప్రధానమంత్రి మోదీ గారి , నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకుంది, మోదీ గారి క్రియాశీలక నాయకత్వంలో దేశం కొత్త పుంతలు తొక్కింది, తాజాగా చూసుకుంటే జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించిందని తెలియచేశారు, యునైటెడ్ స్టేట్స్, చైనా, జర్మనీ తర్వాత అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే అని గర్వంలో ప్రతి ఒక్క భారతీయుడు చెప్పుకోవచ్చని అన్నారు, అలాగే బలమైన జాతీయ భద్రతా చర్యల గురించి మాట్లాడుకుంటే, 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్, 2019లో జరిగిన బాలకోట్ వైమానిక దాడి ,ఆయన నాయకత్వంలో భారత్ బలమేంటో ప్రపంచానికి తెలిసొచ్చింది, ఇటీవల పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ ఎంత దృఢంగా స్పందించిందో చూశాం, మన దేశ పౌరులపై పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి మరి వారియొక్క ఉగ్రస్థావరాలను కూల్చారు, ఆపరేషన్ సిందూర్‌తో ఈ ప్రపంచానికి భారత సైనిక శక్తి ఏంటో చాటి చెప్పాం, ఈ సాహసోపేతమైన చర్యలు భారతదేశ ప్రతిష్టను పెంచాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి నాయకులు గాలిపెల్లి నాగభూషణ్ , ఆవిడపు సురేష్, కొమ్ము కుమార్ యాదవ్, ఏల్పుల సతీష్ , దుర్గం జెనార్ధన్, మంతెన సుధాకర్, దోమల బాపు,మేడి విజయ, స్వరూప, గార్లు పాల్గొన్నారు



# సర్కారు బడిలో చదువు అందరికి ఉండును అణువు

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 7 :** ప్రొఫెసర్ జయశంకర్ 2వ రోజు బడిబాట కార్యక్రమం భూపాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడులో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్,విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం రెండవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జంగేడు ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు 551/600 సాధించిన విద్యార్థి కె. అజయ్ ను సన్మానించారు. అనంతరం వారు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక విద్య, క్రీడా, సాంస్కృతిక తదితర అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు,మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు. ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభం కావడంతో ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం పెంచాలని ఆయన కోరారు, అనంతరం ఉపాధ్యాయులు చేపట్టిన ఇంటింటి బడి ఈడు పిల్లలను గుర్తించే కార్యక్రమంలో పాల్గొని బడి ఈడు పిల్లలు మరియు గ్రామస్తులతో చదువు యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడారు విద్యార్థులను చదువు వైపు మళ్ళించే విధంగా చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అజ్మీర దేవా, జిల్లా సామాజిక సమన్వయకర్త సామల రమేష్, క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, ప్రణాళిక సమన్వయకర్త దుప్పటి రాజగోపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .అశోక్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, విద్యావంతులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం..

**● బిజెపి సీనియర్ నాయకులు తునుకోజు శ్రీనివాస్ చారి..**



**అక్షర వేదం/తార్నాక:** సమాజంలో ప్రస్తుత కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి కోరారు. శనివారం తార్నాక డివిజన్ లోని కార్తీక్ గార్డెన్ తదితర ప్రాంతంలో కందాడి నాగేశ్వర్ రెడ్డి, పర్యావరణ ప్రేమికులు, బిజెపి నాయకులతో కలిసి శ్రీనివాస్ చారి మొక్కలు నాటి మాట్లాడారు. రోజురోజుకు పెరిగిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలుష్యం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.మాటలతో కాకుండా చేతల్లో చూపిస్తూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలని కోరారు. పరిశ్రమలు, వాహనాలు పెరిగిపోతున్న జనాభా ను దృష్టిలో ఉంచుకొని భావితరాలకు మంచి ఆక్సిజన్ ఇవ్వడానికి ఇప్పటినుండే మొక్కలు నాటాలని సూచించారు. ఉపేందర్ యాదవ్, పోచయ్య యాదవ్, జమ్మికుంట వేణు పాల్గొన్నారు.

## స్వీట్స్‌లో నాణ్యత పాటించాలి

**● బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్..**

**అక్షర వేదం/తార్నాక:** ప్రజలు స్వీట్స్ ను ఎంతో ఇష్టంగా తింటారని బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ అన్నారు. అలాంటప్పుడు నాణ్యమైన స్వీట్స్ ను తయారు చేసి ప్రజలకు అందించాలని కోరారు.హిరాలాల్, జిత్తు ఆధ్వర్యంలో లాలాపేట లో ఏర్పాటు చేసిన నూతన బాలాజీ హిరాలాల్ స్వీట్ హౌస్ను శనివారం ముఖ్యఅతిథిగా వెంకటేష్ గౌడ్ హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగం కోసం కాకుండా ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ స్వతహాగా బిజినెస్ లో రాణించాలని ఆకాంక్షించారు.క్వాలిటీ క్వాంటిటీతో అన్ని రకాల మిఠాయిలను అందించినప్పుడే పేరు ప్రఖ్యాతలు వస్తాయని తెలిపారు. మోహన్, రామ్ వర్మ, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఇంచార్జి

**అక్షరవేదం/గద్వాల్ ప్రతినిధి, జూన్ 7:** గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ఈరోజు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు హాజరై ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి, భక్తికి, సమాజ హితం కోసం పని చేయాలనే దాతృత్వ బుద్ధికి ప్రతీక. ప్రతి ఒక్కరూ తమకు లభించినవాటిలో కొంత భాగాన్ని ఇతరులతో పంచుకోవడమే ఈ పండుగకు అసలైన అర్థం. అల్లా ఆశీస్సులతో గద్వాల ప్రజలకు మంచి వర్షాలు కురిసి, రైతులకు పంటలు పండాలనే మనస్ఫూర్తి ఆకాంక్ష నాది.” అని పేర్కొన్నారు.ఈ ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. అందులో రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, డి. శేఖర్ నాయుడు, ఆతుకూరి రెహమాన్, గంజిపేట రాజు, శ్రీరాములు, ఎండి. మాజ్, ముని, చాకలి శ్రీనివాసులు, రవి, దౌలత్, చిన్న, గోవర్ధన్, పాషా, రైమత్ భాష, ఎండి. పసి, ఎండి. సయ్యద్, పరశురాముడు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**అక్షరవేదం/గోదావరిఖని:జూన్ 07:** త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం శారదా నగర్, రామగుండం, ఫోరిక్లయిన్ ఈద్గాలల్లో జరిగిన బక్రీద్ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక అన్నారు. ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత, ధైర్యం, భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో, మానవత్వంలో ఉంటుందని అన్నారు. మైనారిటీల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు తీసుకొచ్చారు. ముస్లిం సోదరులకు కావలసిన మౌలిక వసతులు, మసీదు అభివృద్ధి, గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ప్రాధాన్యతగా చూస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు అధ్యక్షులు తదితరులున్నారు.

## జాతీయ స్కాలర్షిప్ టెస్టులో మెరిసిన జనగామ విద్యార్థిని

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 07:** జాతీయస్థాయిలో నిర్వహించిన స్కాలర్షిప్ టెస్ట్ లో రామగుండం మండలం జనగామ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని కాదసి మహాలక్ష్మి తండ్రి కాదశి శంకర్, ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ టెస్టులో సత్తా చాటింది. విద్యార్థిని 2024-25 విద్యా సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం అందజేసే స్కాలర్షిప్ కు ఎంపికయింది. ఈ విద్యార్థిని కి ప్రతి ఏడాదికి 12వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ అందించనుంది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో మహాలక్ష్మిని హై స్కూల్ హెచ్ఎం జోష్న లత, ఉపాధ్యాయ బృందం అభినందించారు



# మమ్మల్ని బయటకు గెంటేసి ఇంటికి తాళం వేశాడు

**అక్షర వేదం/భిక్కనూరు :** మేం బతికున్నంత కాలం... తన పేరిట ఉన్న భూమి పంపకాలు చేపట్టలేమని చెప్పినా, తమ మాటలను పట్టించుకోకుండా తన వాటా కింద వచ్చే భూమిని అమ్ముకుంటానంటూ మూడవ కుమారుడు తమను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని, ఆ భూమిని పంచివ్వనందుకు ఇంట్లో నుంచి తమను బయటకు గెంటేసి ఇంటికి తాళం వేశాడని ఆవేదన వ్యక్తం చేస్తూ, తల్లిదండ్రులు శనివారం సాయంత్రం పోలీసులను ఆశ్రయించారు.కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మర్రి బాగవ్వ- రామయ్య అనే వృద్ధ దంపతులకు నలుగురు కుమారులు ఉన్నారు. తన పేరున 5,04 ఎకరాల భూమి( సర్వే నంబర్ 1530) ఉంది. దీంట్లో నుంచి నలుగురు కొడుకులకు ఎకరం చొప్పున పట్టా చేసివ్వగా,తండ్రి రామయ్య పేరున 1,04 గుంటల భూమిని తన పేరున పట్టా చేయించుకున్నాడు. మూడవ కుమారుడు చంద్రం ప్రేమ వివాహం చేసుకొని నిజామాబాద్ పట్టణంలో ఉంటూ, తమ బాగోగులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత కొద్ది



రోజులుగా ఇంటి వద్ద ఉంటున్న చంద్రం, తమను ఇంట్లో నుంచి బయటకు గెంటేసి, ఇంటికి తాళం వేశాడని వాపోయారు. తన పేరిట ఉన్న భూమిని వాటా కింద పంచిస్తే, ఆ భూమి ని అమ్ముకొని తాను చేసిన అప్పులు కట్టుకుంటానని, వేధిస్తున్నాడని ఆరోపించారు. తాము బతికున్నంత కాలం, తన పేరిట ఉన్న భూమిని ఎవరికి పంచి ఇవ్వమని, తమను ఎవరు బాగా చూసుకుంటే వారికే భూమి ఇస్తామని తేల్చి చెప్పామన్నారు. అయితే చంద్రం తన వద్ద అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ ఒక వ్యక్తి, తన భూమిలో సాగు చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నలుగురు కొడుకులలో ముగ్గురు బాగానే చూసుకుంటున్నా, మూడో కొడుకుతోనే తాము నరకం చూస్తున్నామని వాపోయారు. ఈ విషయమై కామారెడ్డి ఏఎస్పీ బొక్క చైతన్య రెడ్డిని కలిసి గోడు వెల్లబోసుకోగా, న్యాయం చేస్తానని చెప్పి భిక్కనూరు పోలీస్ స్టేషన్‌కు పంపించిందని విలేకరులతో మాట్లాడుతూ వివరించారు.

**కొడుకు కోడలుతో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు...** తల్లిదండ్రులను భూమి విషయమై వేధింపులకు గురి చేస్తున్న, కొడుకు, కోడలు తో పాటు, భూమిని కబ్జా చేసేందుకు యత్నించిన ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు భిక్కనూరు ఎస్ ఐ ఆంజనేయులు విలేకరుల సమావేశంలో సాయంత్రం మాట్లాడుతూ వివరించారు





## బొడ్రాయి పండుగ వేడుకలలో పాల్గొన్న కల్లూరి రామచంద్రారెడ్డి

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 07:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో జరుగుతున్న మహాలక్ష్మి, భూదేవి అమ్మవార్ల బొడ్రాయి పండుగ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.తదనంతరం ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ కల్లూరి రామచంద్రారెడ్డిని శాలువతో సత్కరించి, అమ్మవారి మెమోంటో అందజేయడం జరిగింది. మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోటకొండూరు మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 07:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకోండుర్ మండలం మరియు పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా. జిల్లా ప్రజలకు జర్నలిస్టు మిత్రులకు, అధికారులకు,అనధికారులకు బంధుమిత్రులకు, అభిమానులకు శ్రేయోభిలాషులకు, పోలీస్ శాఖకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆనారోగ్యంతో బాధపడుతున్న మారుపాక స్వామికి 9200 ఆర్థిక సహాయం

**- అందించిన రాఘవాపురం మస్జిదే నబి ముస్లిం కమిటీ**



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా, జూన్ 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మారుపాక స్వామి తండ్రి యాదయ్యకి బక్రీద్ పండుగ సందర్భంగా మస్జిదే నబి ముస్లిం కమిటీ రాఘవాపురం వారి తరపున 9200 /- రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాఘవాపురం గ్రామ నివాసులైన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ధర్మ నాయక్ మృతి

**- పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**అక్షర వేదం/కేసముద్రం జూన్ 7:** కేసముద్రం మండలం లోని మహమూద్ పట్నం గ్రామ మాజీ సర్పంచ్ నూనావత్ ధర్మా నాయక్ మృతి చెందగా పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పిసిసి సభ్యులు గూగులోత్ దశ్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు.



# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.31 కోట్లతో ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం

- సీఆర్ఐఎఫ్ నిధులతో 1314 కి.మీల పరిధిలో రోడ్లను విస్తరించాం
- పీఎంజీఎస్ వై కింద మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- కొత్తపల్లిలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి
- ఆసిఫ్ నగర్‌లో ఎంపీ లాడ్స్ నిధులతో కూరగాయల మార్కెట్ షెడ్‌కు శంకుస్థాపన

**అక్షర వేదం/కరీంనగర్ జూన్07:** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.31 కోట్ల 12 లక్షల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి. ఈ కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారు. అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది."అని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు. తెలంగాణలోనే అత్యధికంగా నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించగలగడం సంతోషంగా ఉందన్నారు. ఇవిగాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. "కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే "జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం... కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలోనే కరీంనగర్ - జగిత్యాల రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నం"అని



పేర్కొన్నారు.ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్ కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.లక్ష రుణ సౌకర్యం

- కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**అక్షర వేదం/కరీంనగర్ జూన్07:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఆర్థికంగా మరింత వెసులుబాటు కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్స్ లో మండలానికి చెందిన 416 మమజు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు (ప్రొసీడింగ్స్) పత్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు ఆర్థికంగా చేయూతనిందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా గ్రూపు ల ద్వారా లక్ష రూపాయల మేరకు రుణం పొందేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు విడతల వారీగా ఎలాంటి జాప్యం లేకుండా చెల్లింపులు జరుగుతాయన్నారు. తొలి విడుతగా ఇచ్చే లక్ష రూపాయలను రుణం పొందిన మహిళా సంఘాలకు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు అదనంగా డబ్బు ఖర్చుకాదని, ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో నిర్మాణాలు పూర్తి చేసుకోవచ్చని, ఈ విషయంలో డబ్బు సరిపోదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో అపోహలను తొలగించేందుకు అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడితే ఇటుక, సిమెంట్, ఐరన్ సలాక, సుతారి, కూలీలు, ఇతర ఖర్చు వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన కొత్తపల్లి గ్రామానికి తొలుత 32 ఇళ్లు మంజూరు చేయగా, కేవలం 14మంది లబ్ధిదారులు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం,విద్యాభివృద్ధికి ఎనలేని కృషి









చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి, విద్యాప్రమాణాల పెంపునకు పూనుకున్నదని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ హయాంలో విద్య,వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు విద్యను అందించలేకపోయారని, అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడటమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన రంగాలపై దృష్టి సారించిందని ఆయన చెప్పారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు గల రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తియిందని, నిర్మాణాలు సాగనున్నాయని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో భూఆక్రమణలు యధేచ్ఛగా సాగాయని, కాంగ్రెస్ పాలనలో ఆక్రమణలకు అడ్డుకట్టవేశామన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వివిధ వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి టి. విజయ్ కుమార్, తహసీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్, ఎంపీవో వి.సురేందర్, ఎస్ఐ కదిరె ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బందారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, ఎల్కపల్లి సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి,బుధారపు శ్రీనివాస్,ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేశ్, మాచర్ల అంజయ్యగౌడ్, బుడిగె కొండయ్య గౌడ్, చింతల లక్ష్మారెడ్డి,రెడ్డిగాని రాజు, కొత్త తిరుపతిరెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి,రాములు యాదవ్, జ్యోతి, పద్మ,ఆశిక్ పాషాతోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

## నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్




అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

# సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

## పారితోషికంలో సగం రిటర్న్



సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.

# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.






# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

# దేవిక అండ్ దానీ ఫ్యామిలీ వెబ్ సీరిస్ పవర్‌పుల్ రోల్‌లో రీతూవర్మ



టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెబ్‌సిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.

# అందానికి నిర్వచనం ఆషికా రంగనాథ్!



తెలుగు తెరపైకి చాలామంది అందమైన కథానాయికలు వచ్చారు .. అలరించారు. అందం విషయంలో .. ఆకర్షణ విషయంలో ఒకరితో ఒకరిని పోల్చలేం. విశాలమైన కళ్లతో ఒకరు .. చక్కని చిరునవ్వుతో మరొకరు .. ఆకర్షణీయమైన రూపంతో ఇంకొకరు .. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విశేషంతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ వచ్చారు. అలా నాజూకుదనం వైపు నుంచి ఆకట్టుకున్న కథానాయికగా ఆషికా రంగనాథ్ కనిపిస్తుంది.'అమిగోస్' సినిమాతో ఆషికా రంగనాథ్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. పాలరాతి శిల్పం లాంటి ఈ బ్యూటీని చూసిన మరుక్షణమే కుర్రాళ్లంతా ఆమె అభిమానులుగా మారిపోయారు. అందానికి నిర్వచనం ఆమెనే అని ఫిక్స్ అయ్యారు. 'నా సామిరంగ' సినిమాతో ఆమెకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. 'విశ్వంభర'లో ఆమె పాత్ర ఎలా ఉండనుందా? ఆమె ఎలా కనిపించనుందా? అనే ఒక కుతూహలంతో వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె రవితేజ సరసన మెరవనున్నట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది.రవితేజ - కిశోర్ తిరుమల కాంబినేషన్లో ఒక సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకి సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికల అవసరం ఉందట. అందువలన ఆషికా రంగనాథ్ .. కేతిక శర్మలను ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ సినిమాకి 'అనార్కలి' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారట. ఈ సినిమాతో మరో పెద్ద ప్రాజెక్టు ఆషికా ఖాతాలో చేరిపోయినట్టే

# ఇంకెప్పుడూ ఇలా మాట్లాడను

## : నటుడు రాజేంద్రప్రసాద్

ఒకటి రెండు రోజులుగా అటు ఇండస్ట్రీలోను .. ఇటు బయట కూడా రాజేంద్రప్రసాద్ గురించిన చర్చ నడుస్తోంది. మొన్న జరిగిన ఒక ఈవెంట్ లో రాజేంద్రప్రసాద్ మాట్లాడిన తీరే అందుకు కారణం. ఆ ఈవెంటులో ఆయన ఒక వైపున రోజాపై .. మరో వైపున మురళీ మోహన్ పై .. ఇంకొక వైపున అలీపై నోరుపారేసుకోవడమే అందుకు కారణం.ఈ విషయంపై అలీ సున్నితంగానే స్పందించినా, చాలామంది రాజేంద్రప్రసాద్ తీరును తప్పుబట్టారు. ఇటీవల కాలంలో రాజేంద్ర ప్రసాద్ ఇలా నోరు పారేసుకోవడం ఎక్కువైపోయిందంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సుమన్ టీవీతో మాట్లాడారు."నా మాట తీరును 'అలీ' సీరియస్ గా తీసుకోలేదు .. ఈ విషయాన్ని పెద్దది చేయవద్దని అతను చెప్పాడు కూడా. కానీ ఎవరో ఏదో ఉద్దేశంతో ఈ విషయాన్ని పెద్దది చేయాలనుకుంటే దానికి మనం చేయగలిగింది కూడా ఏమీ లేదు. ఇక్కడ మేమంతా ఒకరికొకరం ఎంతో ప్రేమతో ఉంటాము. ఆ మాత్రం సెంటిమెంట్స్ లేకపోతే మేము కలిసి ఇంతదూరం ప్రయాణం చేసే వాళ్లం కాదు గదా. అలీ మళ్లీ నాకు కాల్ చేసి .. జరిగింది మరిచిపొమ్మని చెప్పాడు. ఏదేమైనా జరిగినదానికి నేను చాలా హర్ట్ అయ్యాను" అని అన్నారు. "జీవితంలో ఇంకెప్పుడూ కూడా ఎవరినీ 'నువ్వు' అని సంభోదించను. ఇకపై ఎవరినైనా 'మీరు' అనే పిలుస్తాను. అలా పిలవడం నేను ఎన్టీఆర్ గారి దగ్గరే నేర్చుకున్నాను. నేను మాట ఇస్తున్నాను .. ఈ క్షణం నుంచి నా చివరి శ్వాస వరకూ అందరినీ 'మీరు' అనే పిలుస్తాను. అందరికీ మర్యాద ఇచ్చే మాట్లాడతాను" అని అన్నారు.

